(13)

I

# ALL INDIA ESSAY WRITING EVENT - 2014

*Organized by*

**Shri Ram Chandra Mission**

*in collaboration with the*

**United Nations Information Center for India and Bhutan**

## PARTICIPANT INFORMATION SLIP

[to be filled in BLOCK LETTERS, signed by the participant and securely attached to the essay]

Serial Number 10/AP-18/C2/Tel/20035
(For official use only)

Student Name : TADI · Sujay Kiran
प्रतिभागी का नाम

Father's Name : TADI · Peddabbai
पिता का नाम

Date of Birth (dd-mm-yyyy) : 31-10-1991
जन्म तिथि ( दिन-माह-वर्ष )

Standard : Final M.B.B.S
कक्षा

Full Name of School/ College : Rajiv gandhi Institute of medical sciences.
विद्यालय / कॉलेज का पूरा नाम

City/ Town : Srikakulam
शहर / कस्बा

State : Andrapradesh
राज्य

Phone : 9160216431
दूरभाष

e-mail ID : sujaykirantadi@gmail.com
ई-मेल

Mobile :
मोबाईल

Category : 1. - Class 9 to 12 [ ] 2. - (UG and PG) [✓]
श्रेणी 1 - कक्षा 9 से 12 2 - स्नातक और परास्नातक

Language tick ☑ : HIN [ ] ENG [ ] [✓]
भाषा चुनाव करें ☑ : हिन्दी अंग्रेजी तेलगु

Topic : Select Category wise topic from given below ☑ :
विषय : निम्न में से श्रेणी के अनुसार विषय का चुनाव करें ☑ :

[ ] **Category 1 ( Class 9 to 12 )**
This above all: to thine own self be true. (Shakespeare)

[✓] **Category 2 ( UG and PG )**
To be truthful is to be human.

**Through the submission of the Essay, the author grants and assigns all proprietary rights (including copy-rights) to Shri Ram Chandra Mission. The assignment shall be deemed to be royalty-free, perpetual, worldwide and irrevocable. Shri Ram Chandra Mission may sublicense its rights through multiple tiers of sublicenses and may use, reproduce, create derivative works from, modify, publish, edit, translate, distribute, perform and display the communication or content in any media or medium, or any from, format or forum now known or hereafter developed.**

I hereby declare that I am the sole person who has written this essay. Though I am encouraged to discuss the topic with others, I hereby agree to give credit to the ideas obtained from others or any reference material.

Signature of Participant : Sujay Kiran . T

## ఉపోద్ఘాతము:-

"చేతులకు తొడవు దానము.
భూతల నాథులకు తొడవు బొంకమి. ధరలో
నీతియె తొడవెవ్వారికి,
నాతికి మానంబు తొడవు, నయముగ సుమతీ."

"సత్యసంధత" అనగా సత్యమునకు కట్టుబడి జీవించడం.
బద్ధత. ఆన సుమతి శతకంలో చెప్పినట్లు ఈ భూమిపై మనిషికి
ఆభరణం, లేదా నిజమైన నిర్వచనం సత్యం కలిగిన జీవితాన్ని
జీవించడం. సత్యం లేని జీవితం మృగతుల్యం... మృతతుల్యం...

"ధర్మో రక్షతి రక్షితః"
"సత్యమేవ జయతే"
"సత్యమునే పలుకవలెను"

చిన్న నాటి నుండి ఈ సూక్తులు వింటూనే
ఉంటాము. యదార్థమైన జీవితం గురించి నేర్పించిన పాఠాలు,
తల్లిదండ్రులు లేరు అంటే అతిశయోక్తి కాదు. పవిత్ర గ్రంథాలు కన్న
మోక్ష సాధనకు, జీవిత పరమార్థ సాధనకు యదార్థమయిన జీవనం
మాత్రమే మార్గమని నొక్కి వక్కాణించి ప్రబోధిస్తున్నాయి. అయినను
భక్తి రసంలో మునిగి తేలు వారిలోనైనా, సమాజంలో నాయకులుగా
పిలువబడు వారిలోనైనను, ఈ సమకాలీన సమాజంలో మనం
కనుగొనడం చాలా చాలా అరుదు....

# నేటి సమాజంలో "సత్యం" స్థానం :-

మానవతయు విలువలు తరుగంటిపోతున్న నేటి సమాజంలో సత్యం, యదార్థతల చిరునామా ప్రశ్నార్థకముగా మారింది. మనుష్యుల హృదయాలు నేటి మృదుత్వాన్ని. నాటి మానవతయ కోణాన్ని మరచిపోయాయి. నేటి సమాజంలో మనుష్యుల మనస్సు, ఆలోచనలు, నేను, నా అనే స్వార్థంతో కళంకమయిపోయాయి.

... సమాజములో ప్రతి మనిషి అందరి మన్ననలను పొందాలని, అందరిలో మంచివ్యక్తి అనిపించుకోవాలని తప్పు తపిసు తపిస్తాడు. దాని కోసం తన నిజ క్రూర వ్యక్తిత్వానికి వేషం వేయడానికి కూడా వెనుకాడడు. సమాజంలో స్థానం కోసం, **గొప్పపేరుకోసం**, తన సౌఖ్యంకోసం తపిస్తూ ధనార్జనకై ఎంత అడుగుడు మార్గాలను అన్వేషించడానికి దిగజారిపోతాడు. తనలోని మానవత్వపు భావాలను కూడా మరచిపోతాడు...

... "**అసంతృప్తి** సమస్త కీడుకు మూలం" అని పెద్దలు చెప్పినట్లు, ఈ కలియుగంలో ధర్మం తన విలువను కోల్పోడానికి, తన స్థానం ప్రశ్నార్థకంగా మారడానికి ముఖ్య కారణం ఈ అసంతృప్తి. సుఖభోగేచ్ఛలో నిండిపోయిన మనిషి తనకున్న ఆస్తితోనే కాని, సమాజంలో తనకున్న స్థితితోనే కాని సంతృప్తి చెందలేడు. నిరంతరం తన పొరుగువాడిని చూసి మత్సరంతో నిండిపోతాడు. మరోసారి తన మానవతా ధర్మాన్ని విడిచి మృగచేష్టలలో నైతికంగా దిగజారిపోతాడు...

... నేటి సమాజంలో సత్యం, యదార్థతలను ఎక్కడున్నవమ్మా అని వెతుక్కోవల్సిన స్థితి ఏర్పడింది. అధర్మం, అబద్ధం, అసత్యం ఊడల మఱ్ఱి చెట్టులాగా.

చిన్నపిల్లల నుండి వృద్ధతరం వరకు
నాయకులు, పాలకులు, బోధకులు, బహిరంగంగా
మత నాయకులలో కూడా
వీళ్ళు తన్ని . వీరి హృదయాలలో నివాసాన్ని కుదుర్చుకొని

తిష్ఠ వేసింది.

Pg 3
2085

ఈ అసత్య కార్యం మనిషిలో రాక్షస భావాలను లేవనెత్తింది. ప్రేమ, దయ, కనికరం వంటి ఉన్నతమైన నైతిక విలువలను ఇది భక్షిస్తుంది.

మనిషి, నేను మనిషిని, నావంటి మనస్సులే వాళ్ళు ఉన్నవారు అనే ఇంగిత జ్ఞానాన్ని కూడ నేటి సత్యరహిత సమాజంలో అలవరచుకోలేక పోతున్నాడు.

## విలయ తాండవం : సత్యం వదలిన మనిషి జీవితం :-

ధర్మం, సత్యం, ఎరుగని మనిషి అంటూ ఉండడు ఈ విశ్వంలో ప్రతి మనిషి. కాని తన హృదయంలోని దుర్గుణాలు, స్వార్థము అసంతృప్తి మనిషిలోని మానవత్వాని, యదార్థతను భక్షించేస్తాయి.

తన ధర్మాన్ని విడిచిన ప్రకృతి ఎంతటి భయానక పరిస్థితులను కలుగచేస్తుందో, ఎంతలా విలయతాండవం చేస్తుందో. అదే తరహాలో సత్యమును, యదార్థతను విడిచిన వ్యక్తి, మనిషి తన మానవతను, ఇంగిత జ్ఞానమును మరిచి విలయతాండవం చేస్తూ, సమాజంలో, కుటుంబములో, ఒక చీడ పురుగులా తయారవుతాడు. తాను నైతికంగా పతనమవ్వడమే కాక తన తోటి సహవాస మానవుల ఉన్నత నైతికత్వమును కూడా దెబ్బ తీస్తాడు, దిగజారుస్తాడు.

చిరుప్రాయం నుండి కూడా నేటి సమాజములో అధర్మం, అసత్యం పసి హృదయాలలో మొలకెత్తి వేళ్ళు నాటడం చాల దురదృష్టకరము. చిన్న నాటి చిత్తుబడిన అసత్య వర్తనం వయస్సుతో పెరుగుతూ. వ్యక్తిని ఒక వేషధారిగా మారుస్తుంది.. చిరుప్రాయంలో సాగిలో చిన్న చిన్న దొంగతనాలు, అబద్ధాలతో ప్రారంభమయిన దుష్ట ప్రస్థానం.

నాటి సమాజంలో నరహంతకులను,
వ్యభిచారులను,
లంచగొండులుగా,
అన్యాయస్థులుగా,
వంచకులుగా,
అవలీలగా నాటిని

మారుస్తుంది అనడంలో అనుమానమే లేదు.

సత్యాన్ని విడిచిన మనిషి.

... తన మనస్సాక్షిని కోల్పోతాడు. హెచ్చరించే మనస్సాక్షిని చంపుకొని తన అధర్మంలో హాయిగా విహరిస్తాడు. ఎటువంటి నీచమయిన దుష్కార్యం చేయడానికి కూడ వెనుకాడడు. నటం యొక్క జీవితానికి, వేషధారణకు అలవాటుపోతాడు. పైకి ఒక అది ముఖం తో జీవిస్తూ, లోపల క్రూరమైన దుష్ట కల్మషాన్ని దాచుకొని సున్నం కొట్టిన సమాధిలా జీవిస్తాడు...

2003/-

.. తన ముందు ఎంత మనోహరమైన సత్యం కనపడుతున్న బోధించబడుతున్నా సరే అతని ఇ బండవంటి హృదయం దానిని స్పర్శించలేదు సరి కదా!.

ఆ మనోహరమైన సత్యమును హత్తుకొని, సత్యమును అన్వేషిస్తూ, సత్యములో జీవించే వారిని చూసి ఓర్వలేడు. కాని ఆ సత్యమును, సత్యాన్వేషకులపై బురదను వెళ్ళగ్రక్కడానికి ప్రయత్నిస్తూ ఉంటాడు..

వినడానికి, చెప్పుకోడానికి బాధాకరంగా ఉన్నప్పటికి "సత్యాన్ని విడిచిన వ్యక్తి, తన హృదయంలో రాక్షస సమానుడు, మృగ తుల్యుడు అవుతాడు" అనడంలో లోపమేమియు లేదు. ఎందుకంటే ఆ వ్యక్తి నైతికముగా పతనమైపోతాడు తనలో మానవతీయ లక్షణాలు ప్రేమ, ఓర్పు, దయ వంటివి ఏవియు కానరావు....

# సత్యసంధత : స్వేచ్ఛాయుత, హృదయ రంజిత విజయ సోపానము:

"సత్యాన్ని అన్వేషిస్తూ,
సత్యాన్ని అంగీకరిస్తూ,
సత్యాన్ని పాటిస్తూ,
సత్యముతో తన్ను సంబంధించుకుంటూ,
సత్యమునందు తన జీవితము

కొనసాగించడంలో ఉండే ఆనందం. ప్రపంచాన్ని జయించడం కన్నా ఎక్కువ హృదయ రంజితం. అయితే ఈ ఆనందం యొక్క రుచిని రుచి చూసిన వారు మాత్రమే ఈ మాధుర్యాన్ని ఆస్వాదించగలరు.. సత్యంలో నివసించని వారికి మాత్రం ఆ రుచి ఎల్లప్పుడు వెలితనంగానే ఉంటారు. వారెన్నడు ఈ సత్యపు మాధుర్యాన్ని పొందుకోలేరు.

"సత్యము మనిషికి స్వేచ్ఛను అనుగ్రహిస్తుంది"

యథార్థత, సత్యం ఒక మనిషిని భయము నుండి విడుదల చేస్తుంది. సత్యగ్రాహి అయినవాడు భయపడవలసిన స్థితి లేదు ఎటువంటి పరిస్థితులు, అపవాదులు ఆపద వచ్చిన, తాను స్థైర్యముగా కదలని కొండలా నిలబడి ఉండగలడు. సత్యమే లేకపోతే అంధకారంలో ఆశ్రయాన్ని వెతుకుంటారు..

"సత్యము మనిషిలో వెలుగు నింపుతుంది"

సత్యసంధత మనిషిలో చీకటి కోణాలపై జయాన్ని అనుగ్రహిస్తుంది. సత్యాన్వేషి చీకటి అనగా పాపపు జీవితాన్ని సహించలేడు. సత్యమను వెలుగుతో తన హృదయాన్ని నింపుకొన్నప్పుడు తన హృదయంలో తమో శక్తులు పని చేయలేవు.

సత్యపు వెలుగు నిండిన,

- **విద్యార్థులు**, తమ పరీక్షలలో చూచిరాతలు రాయలేరు. పరీక్షల యొక్క నిజ ఉద్దేశ్యాన్ని గ్రహించి, తమ ప్రతిభను దర్పణమువలె పరీక్షించుకుంటారు. గురువులను హృదయాలలో, కృతజ్ఞతలతో గౌరవిస్తారు...

- **నాయకులు**, తమ పాలనలో అవినీతిని సహించలేరు ఇది నా బాధ్యత, నా బాధ్యతను సంపూర్ణం చేయాలి అనే ఆలోచన నిరంతరం వారిని ప్రక్కదోవ పట్టకుండా రక్షిస్తుంది...

2లోకం

- **ఉద్యోగులు**. లంచాలు తీసుకోలేరు. ప్రజాధనాన్ని దుర్వినియోగ పరచడానికి వారి మనస్సు ఒప్పుకోదు. నిరంతరం మనసాక్షి హెచ్చరిస్తూ ఉంటుంది.

- **కుటుంబాలలో** భార్యాభర్తలు ఒకరికొకరు అపనమ్మకంగా ఉండలేరు. వివాహ సమయంలో చేసిన ప్రమాణాలను గుర్తు చేసుకుంటూ ఒకరికొకరు ప్రేమాభిమానాలతో జీవిస్తూ, వివాహేతర సంబంధాలను అసహ్యించుకుంటారు.

- సత్యపు వెలుగుతో నిండిన **యువశక్తి**, తన హృదయంలో కామము, క్రోధము వంటి మృగవాంఛలను నింపుకోలేదు, తద్వారా వారు వ్యభిచారాలను, అక్రమాలను, యుద్ధాలను పోరాటాలను సహించలేరు.

ప్రేమ, కృప దయాలక్షణములతో సత్యము ఒక మనిషి జీవితాన్ని నింపేస్తుంది. ఎదుటి వ్యక్తి యొక్క దురవస్థను కన్నీటిని సత్యసహిత మానవీయత చేయి చాచకుండా చేయలేక నిస్సహాయంగా చూస్తూ ఊరుకోలేదు.

20035 I/7

"సత్యసంధత మనిషికి మహాప్రకాశిత ఆభరణము".

రంగు రంగుల లోహపు ఆభరణాలు భౌతికంగా వివిధంగా మనిషిని శోభాయమానం చేస్తాయి, అటులనే సత్యసంధత, యదార్థత ఒక మనిషికి విలువ కట్టలేని నైతిక ఆభరణము.

'వజ్రం ఎప్పటికి విలువయుండును"
అనట్లు నా సత్యాగ్రహి జీవితం

చరిత్రలో తరతరాలకు శోభనంతో విరాజిల్లుతూ అనేకమందికి మార్గము చూపిస్తూనే ఉంటారు. యదార్థవంతులంటే లోకం తలవంచి సలాం కొడుతూనే ఉంటుంది.

● ముగింపు : (సత్యసంధత మానవతకు మారుపేరు...) :-

ప్రతి వ్యక్తి . ఏకాంత జీవితంలో తొంగి చూస్తే ఏదో ఒక కోణంలో సత్యాన్ని ప్రేమిస్తూనే ఉంటాడు. సత్యాన్ని ఆచరించాలనే చిరు కోరికను ఏదో మూల హృదయంలో కలిగి ఉంటాడు. కాని ఆశ హృదయంలో పెరిగిన ఉత్తుత్తి ముళ్ళ పొదలు, అత్యాశ ములుకులను త్రుంచివేస్తాయి. ప్రతి మనిషి ఏదోక రూపంలో సత్యాన్ని ఆరాధిస్తూ దాని చేరుకోవాలని ఆశిస్తు ఉంటాడు.

కాని నేటి సమాజం సత్యాన్వేషికి, కష్టాలని మిగిల్చే స్థితిలో ఉంది. ఈ సమకాలీన సమాజంలో సత్యమనే బండరాయిపై దృఢంగా నిలబడడం చాలా కష్టతరం. వేమన పల్కినట్లు

"పదుగురాడు మాట పాడియై ధర జెల్లు
ఒక్కడాడుమాట ఎక్కదెందు..."
.......
.. విశ్వదాభిరామ వినురవేమ"

పడినుంది. అసత్యం చెబితే ఈలోకంలో అదే శాసనమై చెల్లుతుంది. ఒకడు సత్యాని చేపట్టి దృఢముగా నిలబడితే అది లోకానికే వెల్లి అయిపోతుంది.

అలాగని లోకులు కాకులై కూసిన కూతలను.

సత్యసంధత విలువెరుగని దుర్మార్గులను చూసి, సత్యసంధుడు ఎవాడు తన వ్యక్తిత్వాని చంచలముగా మార్చుకొనడు. మానవత యొక్క ఉన్నత భావాలను తనలో నింపుకొని,

"మనిషంటే వీడురా"!!

అనిపించుకొని, చరిత్రలో

చివరి వరకు ప్రకాశవంతమైన ఆణిముత్యంలా విరాజిల్లుతూనే ఉంటారు.

అటువంటి సత్యప్రీతి, సత్యసంధత తను జీవితాలలో మనుష్యులందరూ పెంచుకుంటే భూలోకమే స్వర్గమయ మవుతుంది. సత్యం మనుష్యుల హృదయాలను, రాజ్యాలను ప్రేమతో గెలిచేస్తుంది. అటువంటి మహోన్నత వ్యక్తిత్వాని మీరు అందరు కలిగి యుండాలని.

"సత్యసంధతయే మానవీయత"

- అని పునర్నిర్మించాలని ఆశిస్తూ

ముగిస్తున్నాను..

"సత్యమేవ జయతే"